# ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు

గణపవరం : గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పాలన ప్రజల చెంతకు తీసుకువచ్చిన ఘనత దేశంలోనే మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని, ఇప్పుడు జగనన్న సురక్షతో ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, ప్రభుత్వ సేవలు మరింత చేరువకు తెచ్చామని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గురువారం గణపవరం గ్రామ సచివాలయం-2, కోమర్రు గ్రామాలలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని కార్యక్రమ లక్ష్యాన్ని వివరించారు. జూలై 31 వరకూ అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో అధికారుల ప్రత్యేక బృందాలు ప్రజల సమస్యలు, ప్రభుత్వ పథకాలు, పథకాల పొందడంలో కలుగుతున్న అవరోధాలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరిస్తారన్నారు. 11 రకాల సర్టిఫికెట్లు అక్కడికక్కడే ఉచితంగా అందచేస్తారని తెలిపారు. అనంతరం ఆయన పలురకాల సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సూర్యబలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ దేవారపు సోమలక్ష్మిబాబులు, మండల ఉపాధ్యక్షురాలు సలాది దుర్గారత్నకుమారి, గణపవరం, కోమర్రు గ్రామాల ఎంపీటీసీలు బత్తి సీతామహాలక్ష్మి, వడ్డి సీతామహాలక్ష్మి, సర్పంచ్‌లు మూర అలంకారం, కేశవరపు శైలజ, పార్టీ మండల కన్వీనర్ దండు రాము, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలి**

భీమడోలు : సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏకైక లక్ష్యమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలు సచివాలయ నెం.2 వద్ద సర్పంచ్ పాము సునీతమాన్‌సింగ్ అధ్యక్షతన గురువారం జగనన్న సురక్షా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో అర్హత ఉండి నవరత్న పథకాలు అందని పక్షంలో జగనన్న సురక్షా పథకం ద్వారా వాటిన్నింటిని పరిష్కరించి వారికి సత్వరమే లబ్ధి చేకూర్చేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తొలుత దేశ తొలి ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి వాసుబాబు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం 800 మందికి ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కనమాల రామయ్య, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ఎం.జాన్సన్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, పోలసానిపల్లి, సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా, మండల ప్రత్యేకాధికారి పి.విజయరాజు, ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, మండల సచివాలయాల కన్వీనర్ మద్దుల రాజా తదితరులు పాల్గొన్నారు.

**జగనన్న సురక్షను వినియోగించుకోవాలి**

పెదపాడు: ప్రజలు జగనన్న సురక్ష పథకాన్ని అవగాహన చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీ అధికారి పూర్ణచంద్రరావు తెలిపారు. మండలంలోని నాయుడుగూడెం గ్రామంలో జగనన్న సురక్ష పథకంలో లబ్ధిదారులకు గురువారం ధ్రువపత్రాలను అందించారు. 70 మంది లబ్ధిదారులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు పొలం మ్యూటేషన్ వంటి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందించారు. కార్యక్రమంలో అక్కినేని గోపీ చంద్ర దుర్గాప్రసాద్, అక్కినేని రాజశేఖర్, సిద్దాబత్తిన జోజమ్మ, మారుమూడి కృపామణి పాల్గొన్నారు.

**చల్లచింతలపూడిలో..**

దెందులూరు: జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరమని దెందులూరు మండల ప్రత్యేకాధికారి, మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధికారి ఎస్ఎస్ కృపావరం అన్నారు. గురువారం చల్లచింతలపూడి సచివాలయంలో సర్పంచ్ బైగాని వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తొలుత స్పెషల్ ఆఫీసర్ కృపావరం, ఎంపీడీఓ లక్ష్మి జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యాలు, ఉపయోగాలను సుదీర్ఘంగా వివరించారు. అనంతరం సచివాలయ ఆవరణలో అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కమ్మ నాగు, వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, సర్పంచ్‌లు యలమర్తి రేవతి రామకృష్ణ, సీతంపేట సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), సీతంపేట పార్టీ అధ్యక్షులు కోటిపల్లి సురేష్, పెరుగ్గూడెం ఎంపీటీసీ యలమర్తి బాపూజీ పాల్గొన్నారు.



గణపవరం : జగనన్న సురక్ష కార్యక్రమంలో రైతుకు 1బి పత్రం అందచేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



భీమడోలు : లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



పెదపాడు : నాయుడుగూడెంలో ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న డీపీఓ పూర్ణచంద్రరావు



దెందులూరు : చల్లచింతలపూడిలో మొక్కలు నాటుతున్న దృశ్యం

## చిన్నారుల బంగారు భవిష్యత్ కోసమే అమ్మ ఒడి



భీమడోలులో అమ్మ ఒడి చెక్కును లబ్ధిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

భీమడోలు : చిన్నారుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసేందుకే అమ్మ ఒడి దోహదపడుతుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం నాలుగో విడత మండల స్థాయి అమ్మ ఒడి పథకం సొమ్ము విడుదల చేశారు. ఈ సమావేశానికి సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వాసుబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చదువును ఉచితంగా అందిస్తే వారు అభివృద్ధి చెందుతారని తద్వారా ఆ కుటుంబాల్లో వెలుగులు నిండుతాయని సీఎం వైఎస్ జగన్ నమ్మకం అని, అందుకే విద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. అనంతరం 5,482 మంది అమ్మ ఒడి లబ్ధిదారులకు రూ.8.22 కోట్ల చెక్కును ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అందజేశారు. ఎంపీపీ కనమాల రామయ్య, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ఎం.జాన్సన్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, పోలసానిపల్లి, పూళ్ల సర్పంచులు షేక్ రహీమాబేగం హసేనా, దాయం సుజాత ప్రసాద్, ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, మండల సచివాలయాల కన్వీనర్ మద్దుల రాజా, ఎంఈవో నెం.1 ఈ.శ్రీనివాసరావు, ఎంఈవో 2 ఏవీఎన్‌వీ భాస్కర్‌కుమార్ పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### 'విచారణ చేయకుండా ఎలా క్లోజ్ చేస్తారు?'



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దెందులూరు: 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో పంచాయితీ నిధులు దుర్వినియోగంపై ఫిర్యాదు చేస్తే విచారణ చేయకుండా ఎలా క్లోజ్ చేస్తారు? అని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరీ రాజు, ఎఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి, ఎంపీటీసీ సభ్యుడు ఆనంద్ ప్రశ్నించారు. గురువారం దెందులూరులో విలేకరుల సమావేశంలో కట్టా ఏసుబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం కావాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తుంటే దెందులూరులో ఇందుకు భిన్నంగా ఉద్యోగుల విధి నిర్వహణ తీరు తీవ్ర అభ్యంతరకరమన్నారు. విచారణ చేయకుండా టీడీపీ సర్పంచ్‌కు మేలు చేస్తూ ఫైల్ క్లోజ్ చేయాల్సిన అవసరం మీకేం వచ్చింది? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

### వాటర్ టిన్నుల బహూకరణ

నిడమర్రు : అడవికొలను జెడ్పీస్కూల్లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆదే గ్రామానికి చెందిన బేతేల్ అండ్ ఏల్బేతేల్ ప్రార్థనా మందిరం నిర్వహకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు కోరుకొల్లు విల్సన్‌రాజు10 మినరల్ వాటర్ టిన్నులు అందిచారు. ఈ సందర్భంగా హెచ్ఎం పి.సుబ్బలక్ష్మి మాట్లాడుతూ ఆయా వాటర్ టిన్నులను ప్రతి తరగతి గదిలో ఏర్పాటు చేసి వాటర్ బెల్ టైమ్‌లో విద్యార్థులు తాగేలా ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు ఎం. మధుసూదనరావు, పుప్పాల అనురాధ తదితరులున్నారు.

### కోళ్ల వ్యర్థాల వాహనం సీజ్

పెదపాడు: కోళ్ల వ్యర్థాలు తరలిస్తున్న ఐషర్ వాహనాన్ని పెదపాడు పోలీసులు సీజ్ చేశారు. పెదపాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొనికి గ్రామం నుంచి పెదపాడు వైపునకు వస్తున్న 10 టన్నుల కోళ్ల వ్యర్థాల ఐషర్ వాహనాన్ని అడ్డుకుని వాహన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

పెదవేగి: వర్షాకాలంలో వ్యాధులు విజృంభించి ప్రజల ఆరోగ్యాన్ని అతలాకుతలం చేసే ప్రమాదముందని ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని పెదవేగి ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ మాధవి, డాక్టర్ త్రిపోష సూచించారు. డెంగీ మాసోత్సవాలను పురస్కరించుకుని పెదవేగి మండల కేంద్రంలో గురువారం వైద్య సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ అధికారి రోజీ మేరీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక తహసీల్దార్, పోలీస్ స్టేషన్, మండల పరిషత్, వెలుగు కార్యాలయాల వద్ద మానవహారం నిర్వహించారు.

### సామాజిక తనిఖీ

దెందులూరు: జాతీయ ఉపాధి హామీ పథకం లక్ష్యాలైన వలసలు నిలుపుదల, ప్రతి కుటుంబానికి వంద రోజుల పని కల్పించడంలో ఉపాధి సిబ్బంది లక్ష్యాలను అధిగమించాలని సక్రమంగా రికార్డులు నిర్వహించాలని డ్వామా జిల్లా పీడీ ఏ.రాము అన్నారు. గురువారం దెందులూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ ఏబీపీవీ లక్ష్మి, ఉపాధి మండల ఏపీఓ దశరథరామ్‌జీ ఆధ్వర్యంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన 1914 పనులకు గానూ రూ. 26 కోట్ల 89 లక్షల 303లకు జరిగిన ఉపాధి హామీ పనులు గ్రామాల వారీగా చెల్లించిన నగదు, పథకం,తనిఖీ రిపోర్టులను వివరించారు. ఈ సందర్భంగా మండలస్థాయి బహిరంగ సభ నిర్వహించి సిబ్బందికి అవగాహన కల్పించారు.

### నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భీమడోలు : సూరప్పగూడెం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని కొత్త 33 కేవీ లైన్ నిర్మాణ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జిల్లా ఆపరేషన్ ఈఈ టి.శశిధర్ గురువారం రాత్రి విలేకరులకు తెలిపారు. సూరప్పగూడెం, ఆగడాలలంక విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలో భీమడోలు, పోలసానిపల్లి, గుండుగొలను, లింగంపాడు, కోరుకల్లు, రత్నాపురం, వడ్డిగూడెం, భోగాపురం, ఆగడాలలంక, చెట్టున్నపాడు, మల్లవరం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

పెదవేగి: స్థానిక విద్యుత్ ఉపకేంద్ర పరిధిలోని లక్ష్మీపురం, పెదవేగి గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీ శ్రీనివాస్ గురువారం తెలిపారు. మెయిన్‌టెనెన్స్ దృష్ట్యా పెదవేగి, లక్ష్మీపురం గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తామన్నారు.

### ముగిసిన మొదటి స్పోర్ట్స్ ప్రాజెక్ట్ మీట్

దెందులూరు: గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్యాకళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన మొదటి స్పోర్ట్స్ మీట్ గురువారం రాత్రి ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నత్తానియేల్ అధ్యక్షతన ప్రాజెక్టు డైరెక్టర్ పీడీకేడీ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

## ఉత్సాహంగా గడపగడపకు మన ప్రభుత్వం



కొవ్వలి ఓసీ ఏరియా యాదవ వీధిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: నవరత్నాల పథకాలను అమలు చేయడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. గురువారం రాత్రి కొవ్వలిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కొవ్వలిలో ఓసీ ఏరియా యాదవుల వీధిలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రెనేజీ, స్వయం ఉపాధి రుణాలు, వ్యక్తిగత అవసరాలు, ఇతర సమస్యలపై వినతులు ఇచ్చి వివరించారు. సమస్యలను పరిష్కరించాల్సిందిగా సంబంధిత శాఖాధికారులకు సూచించారు. కార్యక్రమంలో దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, ఎంపీటీసీ సభ్యురాలు గోరిపర్తి వరలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ సభ్యురాలు నిట్టా లీలానవకాంతం, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, నాయకులు తొత్తడి వేదకుమారి, గొల్ల వీరాస్వామి పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

'గడపగడపకు'లో ఎమ్మెల్యే వాసుబాబు



ఉంగుటూరులో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు : పేదల సంక్షేమమే ధ్యేయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గురువారం ఉంగుటూరులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంటింటికీ తిరిగి గత నాలుగేళ్లలో ప్రభుత్వం పేదలకు అందించిన పథకాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల పథకాలద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకుని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇన్ని సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రజలనుంచి సమస్యలు తెలుసుకున్నారు. తమకు ఇళ్లస్థలాలు ఇవ్వాలంటూ పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఇప్పటికే గ్రామంలో దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇళ్లస్థలాలు ఇచ్చామని, అర్హులందరికి మళ్లీ రెండో విడత స్థలాలిస్తామని హామీ ఇచ్చారు. రోడ్లు, డ్రెయినేజీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మరడ మంగారావు, మండల సచివాలయ కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, ఎంపీటీసీ చందక రాంబాబు, పార్టీ నాయకులు దొంతంశెట్టి సత్యనారాయణ, పుప్పాల గోపి, ఎలిశెట్టి బాబ్జీ, మందా జయలక్ష్మి, భావన సూరిబాబు, సింగిరెడ్డి సూర్యనారాయణ, దూసనపూడి లక్ష్మీనారాయణ, రంగు వెంకటేశ్వరరావు, సూరిబాబు, కోరాడశివ, కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## చిన్నారుల వైద్యసేవల్లో అప్రమత్తత అవసరం



బ్లాసమ్స్ ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎంపీ కోటగిరి శ్రీధర్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): చిన్నారులకు అందించే వైద్య సేవల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ సూచించారు. గురువారం స్థానిక శంకర మఠం రోడ్డులో ఏర్పాటు చేసిన బ్లాసమ్స్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. చిన్న అనారోగ్యమైనా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో చిన్నారులకు చికిత్స అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఆసుపత్రి వైద్యులు సందీప్, నందకిషోర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు పూర్తి స్థాయి ఐసీయూ వైద్య సేవలు ఏలూరులో కూడా అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. తమ సంస్థ విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, జగ్గయ్యపేటల్లో చిన్నారులకు వైద్య సేవలు అందిస్తోందని తెలిపారు. తమ ఆసుపత్రిలో 24/7 ఎమర్జెన్సీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు, డాక్టర్లు ప్రసాద్, సాంబశివరావు, రవీంద్రనాథ్, బ్లాసమ్స్ హాస్పిటల్ వైద్యులు జె.మానస, శ్రీనివాస కిషోర్, అశోక్, హిమబిందు, సంఘమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు



పినకడిమిలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదవేగి: గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అన్ని ప్రభుత్వ శాఖలు అందుబాటులోకి తెచ్చి ప్రజలకు మెరుగైన సేవలు ఒకే చోట అందేలా పంచాయతీలలో సచివాలయ వ్యవస్థ ను తెచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కే దక్కుతుందని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం పినకడిమి గ్రామంలో రూ.40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయ భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు . అలాగే రూ.10 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మల్టీపర్పస్ యాక్టివిటీ సెంటర్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ముందుగా గ్రామ ప్రధాన రహదారిపై ఉన్న దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి పినకడిమి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, అక్కడి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ నెల 12న జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలందరికీ తగిన పౌర సేవలు అందేలా సచివాలయ సిబ్బంది అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, ఎంపీపీ తాతా రమ్య, కొప్పాక సొసైటీ చైర్ పర్సన్ చల్లగొళ్ల వెంకటేశ్వరరావు(భూస్వామి), జంగం కార్పొరేషన్ డైరెక్టర్ కడమంచి రంగారావు, సచివాలయాల మండల కన్వీనర్ కేశన సతీష్, సర్పంచ్ పలగాని సునీత, ఎంపీటీసీ సభ్యురాలు గెడ్డం సుజాత పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీలో చేరికలు



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిన వారిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి..సంక్షేమం చూసి అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులవుతున్నారని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం పినకడిమిలో పెదపాడు మండలం తోటగూడెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు గుడిపుట్టి దుర్గారావు, గంజాల శివశంకర్ వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ మెంబర్ కత్తుల రవికుమార్ పాల్గొన్నారు.

## ముగ్గురు టీచర్లకు పదోన్నతులు

భీమడోలు : మండలంలోని ముగ్గురు టీచర్లకు పదోన్నతి లభించింది. ఏలూరులో బుధవారం రాత్రి జరిగిన పదోన్నతుల కౌన్సెలింగ్ ప్రక్రియలో భీమడోలు, పోలసానిపల్లి, వడ్లపట్ల పాఠశాలలకు చెందిన సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు పదోన్నతి లభించింది. వారికి భీమడోలు ఎంఈవో 1 ఈ.శ్రీనివాసరావు గురువారం భీమడోలు ఎంఈవో కార్యాలయంలో రిలివింగ్ ఆర్డర్లును జారీ చేశారు. భీమడోలు నెం.3 పాఠశాలకు చెందిన టీచర్ వై.అరుణకుమారి నల్లజర్ల మండలం అనంతపల్లి ఉన్నత పాఠశాలలో బయాలజికల్ సైన్స్ టీచర్‌గాను, పోలసానిపల్లి నెం.1 సెకండరీ గ్రేడ్ టీచర్ జీజే రవికాంత్ ఉండ్రాజవరం మండలం తాడిపర్రు ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు టీచర్‌గాను, భీమడోలు వడ్లపట్ల పాఠశాలలోని సెకండరీ గ్రేడ్ టీచర్ బి.శ్రీనివాసరావుకు ఎంఎంపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో లెక్కల టీచర్‌గా పదోన్నతి లభించింది.

## ఎంఈఓ ప్రసాద్‌కు సత్కారం

దెందులూరు: దెందులూరు మండల నూతన ఎంఈఓ ప్రసాద్‌ను గురువారం యూటీఎఫ్ నాయకులు సత్కరించారు. యూటీఎఫ్ తరపున జ్ఞాపికను అందజేశారు. సత్కరించిన వారిలో తుమ్మిడి మురళీమోహన్, ఎస్.జయకుమార్, పి.శ్రీనివాసరావు, ఆర్.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ప్రత్యేకావసరాల చిన్నారులకు కంటి పరీక్షలు



కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించిన దృశ్యం

భీమడోలు : జిల్లాలోని దివ్యాంగుల బాలబాలికలకు కంటి పరీక్షలు చేసి వారికి ఉపకరణాలను అందిస్తామని జిల్లా సమగ్ర శిక్షాభియాన్ ప్రత్యేకావసరాల విభాగం సహాయ కోఆర్డినేటర్ బి.భాస్కరరాజు అన్నారు. భీమడోలు భవిత కేంద్రంలో గురువారం ఎస్ఎస్‌ఏ ఆధ్వర్యంలో ఎల్‌వీ కంటి ఆసుపత్రి నిపుణులచే కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంఈవో 1 ఈ.శ్రీనివాసరావు, ఎంఈవో 02 ఏవీఎన్ఎస్ భాస్కర్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బి.భాస్కరరాజు మాట్లాడుతూ ఎల్‌వీ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో జిల్లాలోని 28 మండలాల్లోని మండల స్థాయి భవిత కేంద్రాల వద్ద కంటి సమస్యల నిర్ధారణ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం 40 మంది చిన్నారులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు సినీ జాన్, అంజలి సురేష్, ప్రేరణ షా, స్మృతి మన్నలు చిన్నారులకు పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకావసరాల ఉపాధ్యాయులు రత్నకుమారి, శ్రీదేవి, అక్బరున్నీషావలి, సీఆర్‌పీ ఎన్‌వీ సత్యప్రసాద్, ప్రత్యేకావసరాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రతతోనే డెంగీ నివారణ

భీమడోలు : పరిసరాల పరిశుభ్రత ద్వారానే డెంగీ నివారణ సాధ్యమని పూళ్ల వైద్యాధికారిణి డాక్టర్ కె.శ్రీలక్ష్మి అన్నారు. డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా గురువారం గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గుండుగొలను గ్రామంలో వైద్యులు, సిబ్బంది, ఆశ వర్కర్లు, సచివాలయ ఉద్యోగులు అవగాహన ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. వైద్యాధికారిణి శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఈనెల ఒకటవ తేదీ నుంచి 31వ తేదీ వరకు ప్రభుత్వం డెంగీ నివారణ మాసోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, తద్వారా దోమలు వ్యాప్తి చెందవన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, డెంగీ జ్వరం ప్రాణాంతకమని, అశ్రద్ధ వహించరాదన్నారు. జ్వరం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు టి.ప్రసాద్, సీహెచ్‌వో అన్నపూర్ణ, ఎంపీహెచ్ఈవో శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లేశ్వరి, సూపర్‌వైజర్ నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్లు

భీమడోలు : జునోసిస్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని భీమడోలు పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ ఇక్కుర్తి సాయిరమేష్ అన్నారు. జునోసిస్ డే సందర్భంగా గురువారం భీమడోలు సబ్ డివిజన్ పశుసంవర్ధక శాఖ ఆసుపత్రి వద్ద ఏడీ ఇక్కుర్తి సాయిరమేష్ ఆధ్వర్యంలో పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ టీకాలు వేశారు. భీమడోలు, ఉంగుటూరు, ద్వారకాతిరుమల మండలాల పరిధిలోని 2,792 కుక్కలకు వ్యాక్సినేషన్ వేయాల్సి ఉండగా 25శాతం టీకాలు వేసారు. ఏడీ ఇక్కుర్తి సాయిరమేష్ మాట్లాడుతూ భీమడోలు సబ్ డివిజన్ పరిధిలో 8 పశు వైద్య ఆసుపత్రులు, 8 లైవ్ స్టాక్ పాయింట్లు ఉన్నాయని, ఈ ఆసుపత్రుల ద్వారా అన్ని వర్గాల వారికి విస్తృత సేవలను అందిస్తుందన్నారు. అసిస్టెంట్ వెటర్నరీ వైద్యులు హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

గణపవరం: జునోసిస్ డే సందర్భంగా గురువారం గణపవరం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గణపవరం, నిడమర్రు మండలాలలో సుమారు 125 పెంపుడు కుక్కలకు రేబిస్ వాక్సిన్ వేసినట్లు పశుసంవర్ధక శాఖ ఏడీ నాయక్ తెలిపారు. గణపవరం వైద్యశాలలో 60, పిప్పరలో 30, నిడమర్రులో 20, పెదనింద్రకొలనులో 15 కుక్కలకు ఉచితంగా వాక్సిన్ వేశామన్నారు.

## జాబ్‌మేళాలో 9 మంది ఎంపిక

గణపవరం: గణపవరం చింతలపాటి మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీకాలేజి జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జాబ్ మేళాలో గణపవరం డిగ్రీ కాలేజి విద్యార్థులు 9 మంది వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ పి.నిర్మలకుమారి తెలిపారు. వీరందరికీ నెలకు రూ.15 వేలు వేతనంగా చెల్లించనున్నారని చెప్పారు. విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ మధురాజు, నాక్ కోఆర్డినేటర్ టి.అక్కిరాజు, జేకేసీ మెంటార్ ప్రసాద్ అభినందించారు.